https://teluguislam.net



# ఉపవాసాన్ని భంగపరచే విషయాలు

**95వ అంశం:** ఉపవాస స్థితిలో సంభోగిస్తే దానివల్ల ఉపవాసం భంగమయి పోతుంది. అందుకుగాను కఫ్ఫారా (పరిహారం) చెల్లించటంతో పాటు ఆ ఉపవాసాన్ని తిరిగి పాటించవలసి ఉంటుంది.

**96వ అంశం:** పరిహారం ఏమిటంటే ఒక బానిసను విముక్తి చేయాలి లేదా రెండు నెలల పాటు నిరంతరాయంగా ఉపవాసం పాటించాలి లేదా అరవైమంది నిరుపేదలకు అన్నం తినిపించాలి.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: بَيْنَمَا نَحْنُ جُلُوسٌ عِنْدَ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ إِذْ جَاءَهُ رَجُلٌ فَقَالَ: يَا رَسُولَ اللهِ! هَلَكْتُ قَالَ: مَالَكَ قَالَ: وَقَعْتُ عَلَى امْرَأَتِي وَأَنَا صَائِمٌ، فَقَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ هَلْ تَجِدُ رَقَبَةً تُعْتِقُهَا؟ قَالَ:لَا. قَالَ: فَهَلْ تَسْتَطِيعُ أَنْ تَصُومَ شَهْرَيْنِ مُتَتَابِعَيْنِ ؟ قَالَ:لَا، قَالَ: هَلْ تَجِدُ إِطْعَامَ سِتِّينَ مِسْكِينًا؟ قَالَ:لَا، قَالَ: اجْلِسْ، وَمَكَثَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ فَبَيْنَمَا نَحْنُ عَلَى ذٰلِكَ أُتِيَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ بِعَرَقٍ فِيهِ تَمْرٌ - وَالْعَرَقُ الْمِكْتَلُ الضَّخْمُ . قَالَ أَيْنَ السَّائِلُ؟ قَالَ:أَنَا، قَالَ: خُذْ هٰذَا فَتَصَدَّقْ بِهِ، فَقَالَ الرَّجُلُ: أَعَلَى أَفْقَرَ مِنِّي يَارَسُولَ اللهِ؟ فَوَاللهِ مَابَيْنَ لَابَتَيْهَا يُرِيدُ الْحَرَّتَيْنِ أَهْلُ بَيْتٍ أَفْقَرَ مِنْ أَهْلِ بَيْتِي، فَضَحِكَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ حَتَّى بَدَتْ أَنْيَابُهُ ثُمَّ قَالَ: أَطْعِمْهُ أَهْلَكَ. متفق عليه

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం : ఓ రోజు మేము దైవప్రవక్త (సల్లం) దగ్గర కూర్చొని ఉండగా ఒకతను వచ్చి "దైవప్రవక్తా! నేను నాశనమయ్యాను" అంటూ గగ్గోలు పెట్టసాగాడు. "ఏమయింది నీకు?" అని అడిగారు ప్రవక్త (సల్లం). దానికతను, "నేను ఉపవాసం ఉండి భార్యతో సంభోగించాను" అని చెప్పాడు.

ఆ మాట విని ప్రవక్త (సల్లం) "అయితే నువ్వు ఒక బానిసకు స్వేచ్ఛ నివ్వగలవా?" అని అడిగారు. దానికా వ్యక్తి 'ఇవ్వలేన'న్నాడు. "పోనీ, రెండు మాసాల పాటు ఎడతెగకుండా ఉపవాసం ఉండగలవా?" అని అడిగారు దైవప్రవక్త (సల్లం). దానికీ అతను "ఉండలేను" అని సమాధానమిచ్చాడు. "పోనీ, కనీసం అరవైమంది నిరుపేదలకు అన్నమయినా పెట్టగలవా?" అని దైవప్రవక్త (సల్లం) అడిగారు. "అదీ నా వల్ల కాదు" అన్నాడా వ్యక్తి. ఆయన అతణ్ణి కాసేపు కూర్చోమని చెప్పారు.

https://teluguislam.net



మేము అలాగే కూర్చొని ఉండగా దైవప్రవక్త (సల్లం) దగ్గరికి ఓ ఖర్జూర పండ్ల తట్ట వచ్చింది. అప్పుడు ఆయన "ఇందాక ప్రశ్న అడిగిన వ్యక్తి ఏడి?" అని అడిగారు. ఆ వ్యక్తి లేచి "ఇక్కడున్నాను" అన్నాడు. ఆయన ఆ తట్టవైపు చూపిస్తూ, "ఇదిగో, వీటిని తీసుకెళ్ళి పేదలకు పంచిపెట్టు" అని ఆదేశించారు. అందుకా వ్యక్తి, "నా కంటే ఎక్కువ నిరుపేదకు దానం చెయ్యమంటారా? అల్లాహ్ తోడు ! మొత్తం మదీనా వాళ్ళలో మా కన్నా దరిద్రులు మరెవరూ లేరు" అని అన్నాడు. ఆ జవాబు విని దైవప్రవక్త (సల్లం) ఎంత పెద్దగా నవ్వారంటే ఆయన నవ్వుతుంటే మాకు ఆయన దవడలు కనిపించాయి. తర్వాత ఆయన అతన్ని పిలిచి, "వెళ్లు. ఇవి నీ ఇంటివారికే తినిపించుకో" అని చెప్పి పంపించారు.

(బుఖారీ-ముస్లిం)[1]

عَنْ سَعِيدِ بْنِ الْمُسَيَّبِ رَضِىَ اللهُ عَنْهُ قَالَ: جَاءَ رَجُلٌ إِلَى النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ فَقَالَ: إِنِّى أَفْطَرْتُ يَوْمًا مِنْ رَمَضَانَ فَقَالَ لَهُ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ (تَصَدَّقْ وَاسْتَغْفِرِ اللهَ وَصُمْ يَوْمًا مَكَانَهُ) رواه ابن ابى شيبة فى المصنف[1]

హజ్రత్ సయీద్ బిన్ ముసయ్యిబ్ (రజి) కథనం : ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం) దగ్గరకు వచ్చి "నేను రమజాన్‌లో ఒకరోజు ఉపవాసాన్ని భంగం చేశాను" అని చెప్పాడు. అందుకాయన అతనికి "దానం చెయ్యి, దైవాన్ని క్షమాపణలు వేడుకో, ఆ ఉపవాసాన్ని తిరిగి పాటించు" అని బోధించారు. *(ఇబ్నె అబీషైబా దీన్ని 'ముసన్నఫ్'లో పేర్కొన్నారు)*[2]

గమనిక : ఈ రోజుల్లో కూడా ఎవరికయినా అలాంటి పరిస్థితి ఆసన్నమయి ఈ మూడు పనుల్లో ఒక్కటీ చేసే శక్తి వారికి లేకపోతే వారు తమ శక్తి మేరకే దానధర్మాలు చేయాలి. అయితే ఒకవేళ ఈ మూడు పనుల్లో ఏ ఒక్క పని చేసే స్తోమత అయినా వారికి కలిగితే అలాంటప్పుడు వారు తప్పకుండా కప్ఫారా (పరిహారం) చెల్లించాలి. వాస్తవం దేవునికే బాగా తెలుసు.

(ఇబనే అబీ షయబా)[2]

**97వ అంశం : ఉద్దేశ్యపూర్వకంగా వాంతి చేసుకోవటం వల్ల ఉపవాసం భంగమవుతుంది. ఆ ఉపవాసాన్ని తిరిగి తప్పకుండా పూర్తి చేయవలసి ఉంటుంది.**

**98వ అంశం : వాంతి దానంతట అదే వస్తే మాత్రం ఉపవాసం భంగం కాదు.**

عَنْ أَبِى هُرَيْرَةَ رَضِىَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ مَنْ ذَرَعَهُ قَيْءٌ وَهُوَ صَائِمٌ فَلَيْسَ عَلَيْهِ قَضَاءٌ وَإِنِ اسْتَقَاءَ فَلْيَقْضِ رواه ابوداؤد وابن ماجة[1] (صحيح)

1) అల్‌బానీ గారి మిష్కాతుల్ మసాబీహ్ మొదటి సంపుటి 2004వ హదీసు
2) అల్‌బానీ గారి ఇర్‌వావుల్ గలీల్ 4/92

https://teluguislam.net



హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఉపవాసికి వాంతి దానంతట అదే వస్తే (ఉపవాసం భంగం కాదు. అందువల్ల) ఆ ఉపవాసాన్ని తిరిగి పాటించనవసరం లేదు. అయితే ఉద్దేశ్యపూర్వకంగా వాంతి చేసుకునే ఉపవాసి ఆ ఉపవాసాన్ని తిరిగి పాటించవలసి ఉంటుంది.

*(అబూదావూద్, ఇబ్నెమాజా-సహీహ్)*[1]

**99వ అంశం :** బహిష్టు, పురిటి రక్తస్రావాల మూలంగా స్త్రీల ఉపవాసం భంగమయి పోతుంది. వారు ఆ ఉపవాసాలను వేరే దినాల్లో పాటించాలి. అయితే ఆ గడువులో చేయలేకపోయిన నమాజులను మాత్రం తిరిగి చేయవలసిన అవసరం లేదు.

عَنْ أَبِى سَعِيْدِ الْخُدْرِيِّ رَضِىَ اللّٰهُ عَنْهُ قَالَ: قَالَ النَّبِىُّ صَلَّى اللّٰهُ عَلَيْهِ وَسَلَّمَ
(أَلَيْسَ إِذَا حَاضَتْ لَمْ تُصَلِّ وَلَمْ تَصُمْ فَذٰلِكَ مِنْ نُقْصَانِ دِيْنِهَا رواه البخاری[2]

హజ్రత్ అబూ సయీద్ ఖుద్రీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు : స్త్రీ బహిష్టు కాలంలో నమాజు చేయదు. ఉపవాసం కూడా పాటించదు. స్త్రీ ధర్మాచరణా లోపం అంటే అదే. *(బుఖారీ)*[2]

قَالَ أَبُو الزِّنَادِ أَنَّ السُّنَنَ وَوُجُوْهَ الْحَقِّ لَتَأْتِى كَثِيْرًا عَلَى خِلَافِ الرَّأْىِ فَلَا يَجِدُ الْمُسْلِمُوْنَ بُدًّا مِنْ إِتِّبَاعِهَا مِنْ ذٰلِكَ أَنَّ الْحَائِضَ تَقْضِى الصِّيَامَ وَلَا تَقْضِى الصَّلَاةَ. رواه البخاری[3]

అబూజినాద్ ఇలా అంటున్నారు: షరీఅత్ పరమైన, సంప్రదాయబద్ధమైన (మస్నూన్) ఆదేశాలు కొన్ని మన ఆలోచనలకు భిన్నంగా ఉంటాయి. అయినప్పటికీ ముస్లింలు అలాంటి ఆదేశాలను తప్పకుండా ఆచరించాలి. అలాంటి వాటిల్లో ఒకదానికి ఉదాహరణ:- బహిష్టు స్త్రీ తప్పిపోయిన ఉపవాసాలను తిరిగి పూర్తి చేసుకుంటుంది. కాని తప్పిపోయిన నమాజులను మాత్రం ఆమె తిరిగి పూర్తి చేయవలసిన అవసరం లేదు. *(బుఖారీ)*[3]

---

1) సహీహ్ సుననె అబూదావూద్ రెండో సంపుటి 2084వ హదీసు
2) ఉపవాస ప్రకరణం
3) ఉపవాస ప్రకరణం